విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 28, జనవరి 2023

హైకోర్టు తీర్పును సమర్ధించిన సుప్రీంకోర్టు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహెూబిల దేవస్థానం నిర్వాహణపై అహెూబిలం మఠానికే సంపూర్ణ అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం తీర్పునిచ్చింది. మఠం సాధారణ కార్యకలాపాలతో ప్రభుత్వానికి సంబంధం లేదని అహెూబిలం మఠానికి సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు

ధర్మాసనం సమర్థించింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే క్షేత్ర పరిధిలో అహెూబిలం క్షేత్ర పరిధిలో పూర్తి కార్యకలాపాలు వాటి నిర్వహణ అహెూబిలం మఠానికే పూర్తి అధికారమని దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారికి ఎలాంటి సంబంధం లేదని ఈవో నియామకం చట్ట విరుద్ధమని మఠానికే పూర్తి అధికారాలు ఉంటాయని 2019 ఏప్రిల్ నెలలో అహెూబిలం మఠం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అలాగే అహెూబిలం గ్రామానికి చెందిన సేతురామన్ అనే భక్తుడు 2020 సెప్టెంబర్ నెలలో అహెూబిల క్షేత్రం నిర్వహణ అహెూబిలం మఠానికే ఉంటుందని పూర్తి వివరాలతోహైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2021 డిసెంబర్ నెలలో అహెూబిలం మఠం దాఖలు చేసిన పిటిషన్, సేతురామన్ దాఖలు చేసిన పిటిషన్ ను కలిపి హైకోర్టు విచారణ చేపట్టింది. పది నెలల విచారణ అనంతరం 2022 అక్టోబర్ 13న అహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిర్వహణ మఠానిదేనని హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అహెూబిలం ఈవో 2023 జనవరి 4న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. 23 రోజుల తర్వాత శుక్రవారం నాడు సుప్రీంకోర్టు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ప్రభుత్వ పిటిషన్ ను తోసిపుచ్చింది. సుప్రీంకోర్టు తీర్పుతో ఇక అహెూబిల క్షేత్రం పరిధిలోని ఆలయాల నిర్వహణ, బాధ్యత అహెూబిల మఠానికే దక్కినట్లు స్పష్టం అవుతుంది. సుప్రీంకోర్టు తీర్పుతో అహెూబిల క్షేత్రం పరిధిలోని ఆలయాల నిర్వహణ, అభివృద్ధి బాధ్యత అహెూబిలం మఠం అనగా అహెూబిలం మఠం పీఠాధిపతి కే పూర్తి అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు తీర్పుతో స్పష్టమవుతుంది.

మున్సిపల్ కార్యాలయంలో ఏబీఐ దాడులు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపల్ కార్యాలయ టౌన్ ప్లానింగ్



విభాగంలో శుక్రవారం సాయంత్రం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు. డిఎస్పి శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్లో తనిఖీలు చేస్తూ అధికారులను విచారిస్తున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి శివనారాయణ స్వామి మీడియాతో మాట్లాడుతూ ఏసీబీ ఫోన్ నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్ కు రాబడిన ఫిర్యాదు మేరకు పట్టణ ప్రణాళిక విభాగంలో భవనాల అనుమతులు, రెగ్యులరైజేషన్ లలో అవినీతి, లంచాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నామని, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సెక్షన్ లలో తనిఖీలు చేపడతామన్నారు.అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచాలు అడిగితే 14400 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డిఎస్పితో పాటు ఇన్ స్పెక్టర్లు కృష్ణారెడ్డి,ఇంతియాజ్ బాషా,విశ్వనాథ్,కృష్ణయ్యసిబ్బంది పాల్గొన్నారు.

3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : ఏఐటీయూసీ అనుబంధం ఆంధ్ర ప్రదేశ్ హమాలీ, ముఠా, జట్టు, కళాసీ వర్కర్స్ యూనియన్ 3 వ రాష్ట్ర

మహాసభలు జనవరి 29,30,31 తిరుపతి లో జరుగుతున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ డోన్ సమితి ముఖ్య నాయకుల సమావేశం నక్కి రామన్న భవనం లోశుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాసు వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం, నిర్మాణ రంగం తరువాత అతిపెద్ద రంగం హమలీ రంగం, ఇలాంటి వ్యవస్థ కలిగిన రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదని వారన్నారు. హమాలీలు ఒళ్ళువంచి పనిచేయకపోతే ప్రజలకు నిత్యావసర సరుకులు అందవు, సిమెంట్, కమ్మీ, పెయింట్, ఇటుక, ఇసుక, కలప, కరెంట్ సామాన్లు తదితర వస్తుసామాగ్రి మోయకపోతే అందమైన భవనాలు తయారుకావన్నారు. పైగా లక్షల సంఖ్యలో వున్నా భవననిర్మాణ కార్మికులకు పనులు దొరకవన్నారు.ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, ఎత్తడం, దించడం చేయకపోతే వ్యవసాయం ముందుకు సాగదని,హమాలీ వ్యవస్థ లేకపోతే ప్రజా రవాణా చాలా కష్టతరం అవుతుంది వారు అన్నారు. కావున భవిష్యత్ ఉద్యను రూపకల్పనకు తిరుపతి మహానగరంలో 2023 జనవరి 29, 30, 31వ తేదీలలో జరిగే రాష్ట్ర వ మహాసభలు వేదికకానున్నాయి. ఈ రాష్ట్ర మహాసభలకు జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారు అని వారు తెలిపారు. కావున ఈ మహాసభలకు రాష్ట్రవ్యాపితంగా వేలాది మంది హమాలీ, ముఠా, జట్టు, కళాసీ కార్మికులు తిరుపతి నగరానికి వేలాది గా తరలి వచ్చి ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మేస్త్రులు భాస్కర్, కృష్ణ, గఫూర్, కొండయ్య, వెంకటేష్, చంద్ర, పాల్గొన్నారు.

ముళ్ళ పొదలు తొలగింపు

విశాలాంధ్ర-అవుకు : అవుకు నుండి బనగానపల్లె వరకు జాతీయ రహదారి

ఇరువైపుల ముళ్ల పొదలు పెరిగిపోవటంతో సంబంధిత అధికారులు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈనెల 18న రోడ్డు ఇరువైపులా ముళ్ళపొదలు అన్న శీర్షికన వెలువడిన విషయం విధితమే.544 డి జాతీయ రహదారి అధికారులు స్పందించడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను ట్రాక్టర్ల సహాయం తో తొలగింపు చేపట్టడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగిస్తున్నాడంతో ప్రయాణికులు వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పడిన రోడ్డు మార్గాన్ని కూడా బాగు చేయాలని మండల ప్రజలు ప్రయాణికులు అధికారులను కోరుచున్నారు. జాతీయ రహదారిగా మారిన కూడా రోడ్డు ఏమాత్రం కూడా బాగు చేయక పోవడం పట్ల ప్రజల్లో తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు ఎల్లవేళలా 544 డి రోడ్డుపట్ల పర్యవేక్షణ ఉంచి రోడ్డును అన్ని విధాల అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా కృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతిని ఆళ్ళగడ్డ

బలిజ సంఘం నాయకులు శెట్టి విజయ్ కుమార్,నల్లగట్ల బాలుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాలుగురోడ్ల సర్కిల్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం శ్రీక్రిష్ణ దేవరాయలు విగ్రహానికి పూల మాలలు వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ రాయలు దక్షిణ భారతదేశం మొత్తాన్ని పరిపాలించి, గొలుసు కట్టు కాలువల నిర్మాణం చెరువుల పూడిక తీత ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన మహెూన్నత వ్యక్తి శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు.రాయలు వారి పరిపాలన కాలంలో రత్నాలు రాశులుగా పోసి అమ్మిన ఘన చరిత్ర ఉందన్నారు. అభిమన్యుడు, గూడూరు సంజీవ రాయుడు, పోలా గురుమూర్తి, యామా గుర్రప్ప, రామిశెట్టి వీరభద్రుడు, సిద్ధి సత్యం, మైలేరి మల్లయ్య, ఆర్ల నాగ శ్రీనివాసులు, గుత్తి నరసింహుడు, ముకుందాపురం సంజీవరాయుడు, అర్జిగారి నరసింహుడు, కశెట్టి నాగేశ్వరావు, సిద్ధి నారాయణ,గ్రాంథిశ్రీను,జెట్టిసుధాకర్ పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర జయప్రదం కావాలి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం నుండి చేపట్టిన యువగళం పాదయాత్ర జయప్రదం కావాలని టీడీపీ

ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్,రాష్ట్ర టీడీపీ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు, మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య అధ్యక్షతన రంగాపురం నుండి మద్దిలేటి స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం వారు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,సంకల్ప సిద్ధి చేయించారు. వారు మాట్లాడుతూ అధికార వైసీపీ పాదయాత్రను అడ్డుకునేందుకు కుయుక్తులు పడుతోందని, వారు ఆటలు సాగకుండా, దేవుని దయతో యువగళం విజయవంతం అవ్వాలని వారు తెలిపారు. అంబాపురం, బుక్కాపురం సర్పంచ్లు శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,కౌన్సిలర్స్ అంజి, రామ గోపాల్,ఎస్సి జిల్లా అధికార ప్రతినిధి రుబెన్,సెటిల్ మెంట్ సత్తి, పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు టైలర్ రాముడు,నాయకులు ముల్లా,లోద్దశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని హెచ్. కొట్టాల గ్రామంలో శుక్రవారం ఘనంగా చౌడేశ్వరి దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ అంగరంగ వైభవంగా జరిగింది.అమ్మవారి ఆలయ నిర్మాణాంతరం బుధవారం నుండి శుక్రవారం వరకు విశేష పూజలు నిర్వహించిన అనంతరం,శుక్రవారం వేకువజాము నుండే కలశ పూజ,కుంకుమార్చన, హెూమారాధన అనంతరం ధ్వజ స్తంభ స్థాపన,చివరగా అమ్మవారి విగ్రహానికి శక్తి పూజలు నిర్వహించి,భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్త బృంద సభ్యులు రామచంద్రా రెడ్డి, వాస్తు లక్ష్మీ రెడ్డి, ఉన్నం రవి,దేవన్న, నాగేశ్వరరావు,సమరత ఫౌండేషన్ కన్వీనర్ నాగ మోహన్ రెడ్డి, మురళి కృష్ణ, ప్రకాష్ పాల్గొన్నారు.

బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో శుక్రవారం బస్సు ఢీకొని బాపనంతా పురం గ్రామానికి చెందిన ఉమాదేవి అనే మహిళకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఆత్మకూరు ఆర్టీసీ బస్సులు నెల రోజుల వ్యవధిలోనే నాలుగు ప్రమాదాలతో ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. నిర్లక్ష్యంగా బస్సులు నడపడమే ప్రమాదాలకు కారణమని బాధిత కుటుంబాలు, పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

ఆదేశాల మేరకు మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, వెన్న శ్రీధర్, రాజేంద్రారెడ్డి, గౌడ్, కార్యకర్తలు ప్రజలకు వివరించారు.

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధిత ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్కు సాధార సిబ్బంది లాగా మోటార్ సైకిల్ పై రావడంతో సిబ్బంది హడలెత్తిపోయారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో సత్వరమే న్యాయం జరిగేలా చూడాలన్నారు. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో అనుమతి తీసుకుని త్వరగా డిస్పోజ్ చేయాలని ఆళ్లగడ్డ డిఎస్పి సుధాకర్ రెడ్డిని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా హెచ్చరిక బోర్డులను ఆయా ప్రదేశాలలో ఏర్పాటు చేస్తామన్నారు. వాహనదారులు, ప్రజలకు కాలేజీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన దిశ యాప్

అవగాహన కల్పించడం పాటు వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నాటు సారా, అక్రమ మద్యం, గుట్కా, ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు రాత్రి వేళలో గస్తీ ముమ్మరం చేస్తామ న్నారు. ఉయ్యాలవాడలో నూతనంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎంపీ కూడా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయిస్తామన్నారు. స్థలం కేటాయించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.ఆళ్లగడ్డ రూరల్ సిఐ రాజశేఖర్రెడ్డి, ఎస్సినిసిఫయాజ్భాషా ,స్టేషన్ఇంచార్జ్హెడ్కానిస్టేబుల్కొండారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మెమొంటోలు బహుకరణ

విశాలాంధ్ర - నంద్యాల : రావూస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ నందు

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమొంటోస్ ఇచ్చినట్లు కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీఇషాక్ బాషా పాల్గొని మెమొంటోస్ ఇవ్వడం జరిగినది. ఎంపీసీ విభాగము నందు 470 మార్కులు గాను 466మార్కులు సాధించిన సిద్ధిని షర్మి, ఎస్ మదీనా 465, రాణి ఇంద్ర 465, సాయి అశ్విత 464, తహసిన్ 464, హర్షవర్ధన్ 464 మార్కులతో పాటు 460 మార్కుల పైన 22 మంది సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. అలాగే బైపిసి విభాగము నందు 440 మార్కుకు గాను దివ్య మంజుల 434 మార్కులు, చందన 432 మార్కులతో పాటు 430 పైన 8 మంది సాధించడం, సిఇసి నందు 500 మార్కులు గాను 477 మార్కులు, ఎంఈసి విభాగము నందు 500 గాను 462 మార్కులు సాధించడం జరిగినది.కళాశాల ప్రిన్సిపల్ రోద్ద సుంకయ్య,సంగమేశ్వరయ్య,జగదీశ్వర రావు,నారాయణస్వామి,విద్యార్థులు తల్లిదండ్రులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

సినీనటి జమునకు ఆళ్లగడ్డతో అనుబంధం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ సినీనటి జమున ఆళ్లగడ్డతో సంబంధం ఉంది. ఆమె బంధువులు ఆర్యవైశ్య సోదరుడు మోహన్ రావు పట్టణంలో సాయి టీ స్టాల్ టీ దుకాణం నిర్వహిస్తున్నారు. సినీనటి జమున తండ్రి వెంకటరామ గుప్తా తనకు పెద్ద తాత అవుతాడని మోహన్ రావు మేజర్ న్యూస్కు తెలిపారు. జమున చిన్నప్పుడు పట్టణంలోని గోకుల కృష్ణ ఆలయం సమీపంలో నివాసం ఉండేవారని తెలిపారు. తనకు అక్క అవుతుందని ఆమె మృతి తమకు తీరని లోటు అన్నారు. తమ వీధిలో ఉన్న జమున సినీ నటిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడంతో ఆమె వుండే వీధికి జమున పేరు పెట్టుకున్నారు.జమున మృతికి అభిమానులు నివాళులర్పించారు.

పాదయాత్ర సభలో పాల్గొన్న భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుండి చేపట్టిన యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి భూమా

అఖిలప్రియ పాల్గొన్నారు. శుక్రవారం ఆమె ఆళ్లగడ్డ నుండి కుప్పానికి బయలుదేరి వెళ్లారు. పాదయాత్ర సభా ప్రాంగణంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియతో పాటు పలువురు తెదేపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపు అవార్డు

విశాలాంధ్ర-వెలుగోడు: మండల కేంద్రమైన వెలుగోడు జాతీయ ఉపాధి హామీ పథకం శాఖ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్గా పని చేస్తున్న వెంకటేశ్వర్లుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. గణతంత్ర దినోత్సవం రోజు నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మునిజీర్ జిలానీ సామున్ చేతుల మీదుగా అందుకున్నారు.వెలుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో కూలీల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు, ఎక్కువ పని దినాలు చేయించడం,పనులు చురుగ్గా చేయించడంవల్ల ఈ పురస్కారం లభించిందని అవార్డు గ్రహీత వెంకటేశ్వర్లు తెలిపారు.అవార్డు గ్రహీతకు ఎంపిడిఓ అమానుల్లా ,ఎపిఓ మల్లికార్జున,ఫీల్డ్ సిబ్బంది శుక్రవారం అభినందించారు.

బేస్ బాల్ పోటీలకు విద్యార్థులకు ఎంపిక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల

చెందిన ఐదుగురు విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు వైవిఎస్ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఇటీవల నంద్యాలలో జరిగిన స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీలలో అండర్ 17 విభాగంలో ధనలక్ష్మి, సాయికిరణ్, అండర్ 14 నందు ఇందు, హజీరా, సుధాకర్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 28 నుండి 30 తేదీ వరకు రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలలో ఎంపికైన ఐదుగురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు అభినందించి రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగరేయాలని ఆకాంక్షించారు.

కృష్ణమ్మను వీడుతున్న సంగమేశ్వరుడు

విశాలాంధ్ర - కొత్తపల్లి : నంద్యాల జిల్లాలోని నల్లమల అభయారణ్య



ప్రాంతంలోని సప్తనదుల సంగమ తీరంలో వెలసిన సంగమేశ్వర క్షేత్రం క్రమంగా కృష్ణమ్మను వీడుతోంది. ప్రతి ఏడాది 8 నెలలు నీటిలో,4 నెలలు ప్రజలకు దర్శనమిచ్చే అరుదైన క్షేత్రం 8 నెలలు జల దిగ్బంధంలో ఉండి క్రమంగా జలాదివాసం వీడుతోంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 215 టీఎంసీలు, 886 అడుగులు కాగా ప్రస్తుతం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుండడంతో నీటి నిల్వలు తగ్గిపోతున్నాయి. దీంతో ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటి మట్టం 65 టీఎంసీలు నిల్వ ఉండగా 842 అడుగులకు చేరుకుంది. దీంతో నాలుగు రోజుల్లో సంగమేశ్వరుడు పూర్తిగా భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఆలయం పూర్తిగా బయట పడగానే అధికారులు, ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సన్నద్ధం చేయనున్నారు. దీంతో సంగమేశ్వర క్షేత్రంలో మరో వారం రోజుల్లో పూజలు నిర్వహించనున్నారు. ఇప్పటికే వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు కృష్ణమ్మను వీడుతున్న సంగమేశ్వర క్షేత్రం దృశ్యాలను తిలకించేందుకు బారులు తీరుతున్నారు. అయితే ఘాట్ బోట్లపై నిషేధం ఉండడంతో ఈ సారి శివరాత్రికి తెలంగాణ నుంచి భక్తుల సంఖ్య తగ్గనుంది. మహా శివరాత్రిని దృష్టిలో ఉంచుకుని ఘాట్ బోట్లకు అనుమతివ్వాలని తెలంగాణ, ఏపీ ప్రాంతాల భక్తులు కోరుతున్నారు.

వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని చక్రవర్తులపల్లె గ్రామంలో మహిళా రైతు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి , ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు నరేంద్రరెడ్డిలు శుక్రవారం ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ముత్యాలపాడు పరిధిలోని రైతు పుల్లయ్య ప్రకృతి వ్యవసాయంతో సాగుచేస్తున్న పొలాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో రైతులు జయరామి రెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లాలో

నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి జిల్లా కలెక్టర్ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మారుతికుమార్, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సొసైటీని గుర్తించి ప్రశంసాపత్రం అందించడం వల్ల తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓల ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

పాదయాత్ర విజయవంతం కావాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని జండే వాలే సాహెబ్ దర్గా నందు

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు నారా లోకేష్ బాబు చేపట్టనున్న యువగళం పాదయాత్రను విజయవంతం కావాలని తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు 400 రోజులు 4000 కిలోమీటర్లతో పాదయాత్రను కుప్పం నుంచి ప్రారంభించడం జరిగిందని కావున నారా లోకేష్ బాబుకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా విజయవంతం కావాలని మసీదులో 101 కొబ్బరికాయలు కొట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం చైర్మన్ టంగుటూరు సీనయ్య, ఉప సర్పంచ్ బురానుద్దీన్, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, రాయలసీమ సలాం, వెల్కమ్ అల్తాఫ్,గుండం విజయ నాగేశ్వర్రెడ్డి, హర్షద్ ,రామ సుబ్బారెడ్డి, పక్కిరరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి పెద్ద సంఖ్యలో ముస్లిం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- పాణ్యం : మండల పరిధిలోని ఎస్ కొత్తూరులో సుబ్రహ్మణ్యేశ్వర

స్వామి సన్నిధిలో వారిని నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి దంపతులు విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ కార్మిక,కర్షక రైతు,ప్రజా నిరుద్యోగ సమస్యలపై తమ గళం వినిపిస్తున్న విశాలాంధ్ర పత్రిక ప్రజల మదిలో చిరస్థాయిగా ఉండి దిన దినాభివృద్ధి అంచలంచెలుగా ఎదిగి మొదటి స్థానంలో నిలవాలని కోరుతున్నామన్నారు.యువ నాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి, ఆలయ ఈవో రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, నారాయణ స్వామి,సురేష్ స్వామి,కిట్టయ్య స్వామి,సర్పంచ్ రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మహిళలు అన్ని రంగాలలో రాణించి

ముందుండాలని రాంకో సిమెంట్ పరిశ్రమ ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జ్వాలా కాంప్లెక్స్ నందు రాంకో ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరి నందు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కొలిమిగుండ్ల, బెలుం గ్రామాల 40 మంది మహిళలకు బనగానపల్లెకు చెందిన లావణ్య మహిళా మండలి వారు మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా రెడ్డి నాగరాజు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదన్నారు. ఇతరుల మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందేలా ఇలాంటి ఉచిత శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో ప్రతిభ కనపరుస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాంకొ జీఎం రవికుమార్, పారుఖ్ మొహమ్మద్, లావణ్య మండలి రోజా రమణి రాంకో సిబ్బంది పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణం సమీపంలో రహదారిపై పడిఉన్న పర్సు,

అందులోని డ్రైవింగ్ లైసెన్సు రూ.7600ల నగదును పోగొట్టుకున్న బాధితుడికి అప్పగించి దాతృత్వాన్ని చాటుకున్నారు. చాగలమర్రిలో ప్రభుత్వ ఉపాధ్యాయులు. చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి తదితరులు కారులో నంద్యాలకు శుక్రవారం ఉదయం వివాహానికి వెళ్లి కారులో చాగలమర్రికి తిరిగి వస్తుండగా రహదారిపై పడి ఉన్న పర్సు, డ్రైవింగ్ లైసెన్సు, డబ్బును గుర్తించారు. డ్రైవింగ్ లైసెన్సు ఆధారంగా బాధిత వ్యక్తి దువ్వూరు మండలం దాసరిపల్లెకి చెందిన చంద్రశేఖర్గా గుర్తించి అతనికి సమాచారం అందించారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు పిలిపించి బాధితుడిని విచారించి అతను పోగొట్టుకున్నవి తిరిగి అప్పగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, నారాయణ మూర్తి, దస్తగిరి, రవిశంకర్ రెడ్డి, బురానుద్దీన్లు పాల్గొన్నారు

అవగాహనతో క్షయవ్యాధి నివారణ

విశాలాంధ్ర-కొత్తపల్లి : అవగాహనతో క్షయ వ్యాధి నివారణ సాధ్యమౌతుందని టీబీ యూనిట్ సూపర్ వైజర్ రవికుమార్ అన్నారు. కొత్తపల్లి మండలంలోని గోకవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్షయ వ్యాధి నివారణపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 15 రోజులకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే క్షయవ్యాధిగా అనుమానించి వైద్యులను సంప్రదించాలన్నారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, ఆటలు, వ్యాయామంతో రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తలిచ్చే ఐరన్, అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. అనంతరం వ్యాధులు రాకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలు వివరించి, విధిగా ప్రతి ఒక్కరు మస్కులు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, ఆరోగ్య కార్యకర్త నాగమ్మ, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

35 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-బనగానపల్లి: కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు యాదవ, ఎస్సీ కులానికి చెందిన35 కుటుంబాలు టిడిపి పార్టీ వీడి వైసిపి పార్టీలో చేరడం జరిగింది. పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగ్రా నందు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ యాదవ్, చిన్న వెంకటరమణయ్య, శ్రీనివాసులు, పెద్ద దస్తగిరి, వెంకటేశ్వర్లు విక్రమ్ ,చిన్న రామన్న, నాగేంద్ర ప్రసాద్, మునీశ్వరుడు, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 28, జనవరి 2023

విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు పోరాటాలకు సిద్ధం కండి

విశాలాంధ్ర - కర్నూలు : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశాయని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యావ్యవస్థను నాశనం చేస్తుందని అన్నారు. దేశంలో సైన్సు అభివృద్ధి అవుతున్న తరుణంలో ఆగ మేఘాల మీద ఈ విద్యా విధానాన్ని తీసుకొచ్చి, మూఢనమ్మకాలను పెంచి,పోషించేందుకు కారణమవుతున్నారని వారన్నారు. ఈ విద్యా విధానాన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం వ్యతిరేకిస్తున్నప్పటికీ,మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం సమంజసం కాదని వారు అన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 84,85,117లను తీసుకొచ్చి 3,4,5 తరగతుల విలీనం పేరుతో అనేక పాఠశాలలను మూసివేసి, ప్రభుత్వ విద్యాను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు కొరకు,మధ్యాహ్నం భోజన పథక పునఃప్రారంభం కొరకు, విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 84,85,117ల రద్దు కొరకు, ప్రభుత్వ రంగ విద్యాసంస్థలను, విద్యాను కాపాడుకోవడం కొరకు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధంగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కళ్యాణ్,రమేష్,మండల నాయకులు జయకృష్ణ,గోవర్ధన్,వంశీ, పవన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రాయలేలిన సీమ రతనాల సీమ

విశాలాంధ్ర - కర్నూలు : రంగస్థల కళాకారులు శుక్రవారం కర్నూలు నగరం నందలి శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ నందు తెలుగు తేజం శ్రీకృష్ణదేవరాయ జన్మదినం సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని విశ్వానికి చాటిన చక్రవర్తి రాజు శ్రీకృష్ణదేవరాయలు వీరి ఆస్థానంలోనే అష్టదిగ్గజ పండితులు అష్టవదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాయలేలిన సీమ రతనాల సీమ తెలుగు సాంస్కృతి సాహితీ విభాగాలను సమానంగా గుర్తించి వారికి తోడునీడగా ప్రోత్సహించిన తెలుగు భాష ప్రేమికులు శ్రీకృష్ణదేవరాయలు. రాయల జన్మదిన సందర్భంగా కర్నూలు జిల్లా రంగస్థలం కళాకారులు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి హనుమంతరావు చౌదరి, గౌరవ అధ్యక్షులు కేజీ గంగాధర్ రెడ్డి, డి.ఎస్.పి. ఎస్ మహబూబ్ బాషా,కర్నూలు కళాకారుల సేవా కేంద్రం అధ్యక్షులు బైలుప్పల షఫీఉల్లా ,భ్రమరాంబ కళా సమితి అధ్యక్షులు డి.పుల్లయ్య,కళావాహిని సాహితీ సంస్థ అధ్యక్షులు ఎం మనోహర్ బాబు, రైతు కళానిలయం అధ్యక్షులు డి. ఎన్వి సుబ్బయ్య, కర్నూలు జిల్లా రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. అంకయ్య,కళాప్రియ తిరుపాలు,మధురకవి యలమర్తి రమణయ్య,సయ్యద్ రోషన్ అలీ, సిబి అజయ్ కుమార్, శ్రీనివాసులు,రాజశేఖర్,రంగస్థల కళాకారులు శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాష అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు.

జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు : ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రంగస్వామి కోరారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రంగస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 15,16 తేదీలో ఎస్టీయూ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిర్మాణ మహాసభలను నిర్వహిస్తున్నామని ఈ మహాసభల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థివ్యతిరేక విధానాలపైనా పోరాటాలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి జిల్లా నిర్మాణ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టడాన్ని ఏఐఎస్ఎఫ్ పార్టీగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.పూటకొక మాట మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని విద్యార్థుల పథకాలను ఎత్తివేస్తే భవిష్యత్తులో ప్రభుత్వం కొట్టుకుపోయే పరిస్థితి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 25 మండలాల విద్యార్థినీ-విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిం దిగా విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సిద్దు,ఉదయ్,జునైద్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - పత్తికొండ: పట్టణంలోని ఏపీ ఆర్ బాయ్స్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వెంకటేష్, దుర్గప్పలు వాలీబాల్ అండర్ -17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 17 పోటీలు ఈనెల 28 నుండి 30 తేదీ వరకు ఒంగోలు జిల్లా దొనకొండలో జరుగుతాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, పి ఇ టి.సునీల్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

జాలవాడిలో ఘోరం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : తాగిన మైకంలో భార్యను,అత్తను హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కురువ నాగరాజు పైసలు కోసం తాగిన మైకంలో భార్య శాంతి(28), అత్త భీమక్క (60)లను శుక్రవారం తెల్లవారుజామున వేటకొడవలితో నరికి హత్య చేశారు. కురువ నాగరాజు రోజు మద్యం సేవిస్తూ ఇంట్లో భార్య శాంతిని పుట్టింటి నుండి డబ్బులు తేవాలని కొట్టేవాడని బంధువులు ఆరోపించారు. నాగరాజు ఇంటి నిర్మాణ సమయంలో శాంతి పుట్టింటి నుండి రూ. 2లక్షలు తెచ్చిందని, అయినా నాగరాజు పైసలు కోసం నిత్యం మద్యం సేవించి హింసించేవాడని తెలిసింది. ఇంట్లో మనవరాలికి తట్టు పోయడంతో సద్ది తీసుకొని భీమక్క కూతురింటికి వచ్చింది. రోజు మాదిరిగానే మద్యం సేవించి వచ్చిన నాగరాజు భార్యతో గొడవపడి కొడుతుండగా అత్త భీమక్క అడ్డం రావడంతో తాగిన మత్తులో ఉన్న నాగరాజు వేటకొడవలితో దారుణంగా హత్య చేశాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆదోని డిఎస్పీ వినోద్ కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకొని పరిశీలించారు. ఆయన వెంట హత్య సంఘటనపై కోసిగి సీఐ ఎరిషావలి, ఎస్ఐ శ్రీనివాసులు ఉన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిందితున్ని అరెస్టు చేస్తామన్నారు. తల్లి మరణించడంతో కూతురు, ఇద్దరు కుమారులు అనాథలైయ్యారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా జరగాలి

విశాలాంధ్ర-ఆస్పరి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతుగా మండల కేంద్రంలో తెలుగు నాడు యువత ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి బస్టాండ్ మీదుగా రామతీర్థం క్షేత్రంలోనే గాయత్రీ దేవి ఆలయం వరకు పాదయాత్ర కొనసాగించారు.గాయత్రీ దేవి, శివాలయం ఆలయాలలో పాద యాత్రలో ఎలాంటి ఆటంకాలు చోటు చేసుకోకుండా దిగ్విజయంగా పూర్తి కావాలని, నారా లోకేష్ కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు రఘు యాదవ్, తాలూక అధికార ప్రతినిధి రాజ్ కుమార్,హనుమంత రెడ్డి, ప్రభాకర్, నాగేంద్ర, లక్ష్మన్న, రంగస్వామి లు మాట్లాడుతూ వంద నియోజకవర్గాల్లో 400 రోజుల పాటు 4వేల కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై జయప్రదం చేయాలని వారు కోరారు. వైసీపీ పాలనలో యువతతోపాటు అన్ని వర్గాల ప్రజలకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం నింపడమే లక్ష్యంగా పాదయాత్ర సాగుతుందన్నారు. తెలుగు యువత నాయకులు వీరేష్, యుగంధర్, మహ బూబ్‌బాషా, రంగన్న, మారేష్,ఓబులేష్, నరేష్, ఆనంద్, సోము, రాఘవేంద్రలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నార లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని గౌరు చరిత రెడ్డి,గౌరు వెంకట రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల చెక్‌పోస్ట్ నందికొట్కూరు రోడ్‌లో వినాయకుని గుడి నందు 101 కొబ్బరి కాయలు కొట్టి పాద యాత్ర విజయవంతం కావాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపోగు వెంకట స్వామి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ యన్‌వి రామకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు యస్. ఫిరోజ్, బిసి సెల్‌రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, మైనారిటీ నాయకులు మౌలాలి,కెతురు మదు, యంవియన్ రాజు యాదవ్, లక్ష్మీపురం పుల్లా రెడ్డి, బిసన్న,చరణ్,మహేష్ నాయుడు,లక్ష్మీకాంత రెడ్డి, మల్లికార్జున,నాయకులుకార్యకర్తలు,టీడీపీఅభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోసిగి : కుప్పం నుంచే ప్రజల్లో మార్పు ప్రారంభమవుతుందని రాబోయేది తెలుగుదేశం పార్టేనని కర్నూలు జిల్లా టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షులు బీసీ నాయకులు ముత్తురెడ్డి,టౌన్ అధ్యక్షులు నర్సిరెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక రేణుక ఎల్లమాంబ ఆవరణలో యువ గళం పాదయాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం పాద యాత్ర దిగ్విజయంగా 400రోజులు నాలుగు వేల కిలోమీటర్లు కొనసాగుతుందనీ, అమ్మవారి గుడి వద్ద 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. ఈ పాదయాత్ర 175 నియోజకవర్గాలను కలుపుకొని చుట్టూ యాత్ర సాగుతుందనీ కుప్పం నుండి ప్రారంభమై శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం గ్రామం వరకు ఈ పాదయాత్ర ముగుస్తుందన్నారు. ఈ పాదయాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం రైతుల సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, వృద్ధాప్య వయసు ఉన్న వారి సమస్యలు,నియోజకవర్గాల అభివృద్ధి గురించి ప్రజల సమస్యలు తెలుసుకోవ దానికన్నారు. యువ నేత నారా లోకేష్ పాదయాత్ర చేపడితే వైసీపీ ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించడం సిగ్గుచేట న్నారు. సువరిపాలన రావాలంటే 2024 లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అవుతుందన్నారు. పల్లెపాడు సర్పంచ్ రాజేంద్ర నాయుడు, జుమాలదిన్నె ఎంపిటిసి హనుమంతు, పులుసు శివన్న, రణ తిక్కన్న, పోతుల తిక్కన్న, పోతుల వీరారెడ్డి, గాలెం వీరేష్, నారాయణ, కొండగేని కోసిగయ్య, వీరేష్, బాపుల దొడ్డి హనుమంతు, బాపుల దొడ్డి నరసింహులు,సొట్టయ్య,పరసాగేరి గణపతి, కొరివి తిక్కా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - మద్దికర రూరల్ : మండల కేంద్రమైన మద్దికేర మండలం పెరవలి గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలోనూ నారా లోకేష్ పాదయాత్ర కుప్పం నుండి పాదయాత్ర చేయడం జరుగుతుంది.మద్దికేర మండలం మాజీ జడ్పీటీసీ పురుషోత్తం చౌదరి ఆధ్వర్యంలోన పూజా కార్యక్రమం నిర్మించడం జరిగింది. రంగనాథ్ స్వామి ఆశీస్సులతో నారా లోకేష్ పాదయాత్ర జయప్రదం జరగాలని ఏఅడ్డంకులు జరగకుండా ఉండాలని ఏడుకొండలవాడా ఆశీస్సులు పరమశివుడు ఆశీస్సులు ఉండాలని పెరవలి టీడీపీ నాయకులుస్వామివారిని కోరారు. ఇందులో మాజీ జడ్పీటీసీ పురుషోత్తం చౌదరి,సీనియర్ టీడీపీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర దిగ్విజయం కావాలని శుక్రవారం పట్టణంలోని విక్టోరియా పేటలో ప్రసిద్ధి చెందిన శ్రీసీత రాము దేవాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.జగన్ లాంటి రావణాసుర పాలన ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలి చంద్రబాబు లాంటి శ్రీరాముల పాలన మళ్ళీ రావాలని ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ అది గుడిసె క్రిష్ణమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మన్వి దేవేంద్రప్ప,టీడీపీ ముస్లిమ్ మైనార్టీ నాయకుడు సాదీ రఫ్,బసాపురం రామస్వామి,సాంబగల్ ఫక్రుద్దీన్,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,వడ్డేమాన్ గోపాల్ సీతారాముల స్వాములను ప్రార్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభ సందర్భంగా రాష్ట్రంలో అరాచక పరి పాలన జరుగుతుందని మండిపడ్డారు. ఒక్క ఛాన్స్ అని ప్రజలను మోదానికి ఒడి కట్టడం, యువత అన్ని విధాలుగా మోసపోయిందని, చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక వేరే రాష్ట్రలకు వలస పోవడం జరుగుతుందన్నారు. యువతను చేతన్యం చేయడానికి "యువ గళం" పేరుతో పాదయాత్ర కుప్పం నుండి ఇచ్చపురం వరకు సుమారు 400 రోజులు 4వేల కిలో మీటర్లు పాద యాత్ర కొనసాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ మురళి,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,సోముశేఖర్ రెడ్డి, షేక్షావలి, షేక్షావలి, తిక్కన్న,సాధిక్ వలి,ఎండి.హుస్సేన్,వకీరప్ప,జగదీశ్, తిక్కన్న, బసవ రాజు, రమేష్,శివయ్య స్వామి,శ్రీనివాసులు,అంజి,పరమేష్, బడేసాహెబ్, భారత్, రామకృష్ణ,శ్రీనివాసలు,మాజీ ఎంపీటీసీలు,కౌన్సిలర్‌లు పాల్గొనడం జరిగింది.

AFFIDAVIT

1. DUPAM SAVITHRI, Aadhaar No.7403 1561 2413, W. LATE D.VEERANNA, aged about 52 years, resident of H.No.50/LIG2 156, Housing Board Colony, B.Camp, Kurnool, Andhra Pradesh-518003, do heroby solemnly and do hereby solemnly state as follows.

- That I am the deponent of this affidavit.
- That I am presently residing at H.No.50/LIG2 156, Housing Board Colony, B.Camp, Kurnool, Andhra Pradesh-518003.
- That my husband was the genuine registered owner and my husband has been died on 17-12-2008 and the concerned documents herewith enclosed That the said Plot bearing No.152A, Sy.Nos.535B, 536, L.P.No.48/86, Situated at Sri Krishna Priya Estates, Kallur, Kallur Mandal, Kurnool District, Andhra Pradesh and Registered Document No.2602/1992. I further state that the Original Documents bearing no 2602/1992 as missed by me, while I was travelling in Auto from B.Camp to Budhawarapeta on 19-11-2022. At the time the original documents are fell down somewhere and the above said Documents Vide No.2602/1992 and at the Office of Sub-Registrar Officer, Kurnool, Kurnool District and inspite of my best efforts I am unable to trace it and it has been lost beyond recovery. If in case it has been traced out in future I shall submit to concerned authorities. I am enclosing Xerox copy of above said documents along with this affidavit for your consideration.
- So the concerned authorities to kindly please search the above said Original Documents as early as possible.
- That the above stated facts are true and correct to the best of my knowledge, belief and I agree that this affidavit is based on the information furnished by me only and if the contents of this affidavit are found to be false, prosecution shall be launched against me only and not the Notary Authority
- Hence I request the concerned authorities to accept this affidavit. In this regard if anything arose I am held personal responsible for all consequences.
- Hence this affidavit.

Solemnly affirmed and signed herein at Kurnool on 25 day of January, 2023.

D. SAVITHRI
DEPONENT

V. GOPAL RAO B.com. LL.B
ADVOCATE & NOTARY
Appointed by Govt. of A.P. GO. No. 2
Nehru Nagar, KURNOOL A.P.

వైసిపితోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైయస్ఆర్సీపితోనే సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిఅన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రామానికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలోని సమస్యలను ప్రజలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నడూలేని విధంగా వైసిపి ప్రభుత్వ హయాంలో ఏ ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ఎవ్వరు చేయలేని సంక్షేమాన్ని నేడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసి చూపిస్తున్నారన్నారు. కావున రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో మరోసారి వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లగుమ్మి గ్రామ నాయకులు, ఎంపిటిసి నాగార్జునరెడ్డి,ఈఓఆర్డి నరసింహులు, సెక్రటరీ ఫాతిమాభీ, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్తకు నిప్పు పెట్టిన దుండగులు

విశాలాంధ్ర - హొళగుంద : గ్రామ పంచాయతీ పరిధిలోని పాల పాల చెరువు వద్ద వేసిన చెత్తకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో శుక్రవారం కాలిపోయింది. దీనితో భారీ నష్టం కలిగిందని సర్పంచ్ తనయుడు పంపాపతి గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ తెలిపారు గత వారం కింద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉంటే ఫైర్ ఇంజన్ ద్వారా ఆపివేశామని మరలా చెత్త కుప్పలకు నిప్పు పెట్టడం వల్ల భారీగా అగ్ని ప్రమాదం జరిగిందని లక్షలాది రూపాయలు ఆస్తులు నష్టం జరిగిందని పేర్కొన్నారు ఆలూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేయడం వల్ల భారీ ప్రమాదం తప్పింది లేకపోతే చెత్త కుప్పల పక్కన ఉన్న వరిగడ్డు కాలిపోతే భారీ ప్రమాదం జరిగి ఉండేదని వారు పేర్కొన్నారు.

వైభవంగా దేవాలయం ధ్వజస్తంభం ప్రతిష్ట

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో వెలసిన సుంకులాపరమేశ్వరి దేవస్థానముల ధ్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైయ్యారు. శుక్రవారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో చిన్నటేకూరు గ్రామ నాయకులు పెద్ద ఈశ్వరయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు,సర్పంచ్, ఎంపీటీసీ శ్రీరాములు, శేఖర్,రాజు పలువురు గ్రామ పెద్దలు,ప్రజలు,ఇంకా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర -హొళగుంద : సిద్దేశ్వర స్వామి రథోత్సవం ఈ నెల 31న జరగనున్న సందర్భంగా గ్రామపంచాయతీలోని పారిశుద్ధ సిబ్బందికి దుస్తులను గ్రామ సర్పంచ్ చలువది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఉత్సవంలో కొత్త దుస్తులు వేసుకొని పండుగను పారిశుద్ధ్య సిబ్బంది కుటుంబసమేతంగా సంతోషంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు చిన్న మల్లయ్య ,అబ్దుల్ రెహమాన్ ,అమీద్, ఖాదర్ బాషా ,పారిశుద్ధ్య సిబ్బంది క్లాప్ మిత్రులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్‌ది బూటకపు పాదయాత్ర

విశాలాంధ్ర - ఆలూరు : నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర ఓ బూటకం.. లక్ష్యం లేని పాదయాత్ర అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మంత్రి ఒక ప్రకటనలో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర వెనుక రాజకీయ దురుద్దేశం తప్ప మరొకటి లేదని ఆరోపించారు. నిజంగా లోకేష్ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు ఈ యాత్ర చేస్తుంటే, తన తండ్రి 40ఏళ్ల రాజకీయ చరిత్రలో ప్రజలకు చేసిన మోసం అని ఒప్పుకున్నట్లు అని అన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా వెన్నుపోట్లు, వ్యవస్థల దుర్వినియగానికి, పెత్తందార్లకు దొచిపెట్టడానికే సరిపోయింద న్నారు. ఇప్పుడు ఆ వారసత్వాన్ని పుచ్చుకున్న లోకేష్ యాత్ర చేయడం బూటకం అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మూడు పూటల తింటూ, పిల్లల్ని బడికి పంపుతున్నాడు. సమాజంలో గౌరవంగా బతుకుతున్నాడు అంటే అందుకు కారణం జగనన్న సంక్షేమ పాలనేనని గుర్తు చేశారు. పాదయాత్ర మొదటి ప్రారంభంలోనే స్వంత బంధువుకే తీవ్రగాలు అయితే ఈయన రాష్ట్రానికి ఎంత పెద్ద అరిష్టమో ప్రజలే గుర్తిస్తారని పేర్కొన్నారు.

సిద్దేశ్వర స్వామి రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం

విశాలాంధ్ర- హొళగుంద : సిద్దేశ్వర స్వామి రథోత్సవం ఈ నెల 31వ జరుగుతుందని సిద్దేశ్వర స్వామి వంశపారంపర ఆలయ ధర్మకర్త రాజా పంపన గౌడ్ శుక్రవారం తెలిపారు. స్వామివారి కంకణా ధారణ కార్యక్రమాలతో రథోత్సవాల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు .29న నంది వాహన ఉత్సవం, 31 గజోత్సవం ,31నమహారథోత్సవం కార్యక్రమం ఘనంగా జరుగుతుందన్నారు. ఫిబ్రవరి ఒకటిన లంక దాన కార్యక్రమం, రెండో తేదీన వసంతోత్సవంతో పాటు స్వామివారి ఉత్సవమూర్తులు ఆలయ ధర్మకర్త ఇంటికి మేళ తాళాలు బీరప్ప డోలు తో భారీఊరేగింపు నడుమ చేరుకుంటాయి .రథోత్స వం తిలకించటానికి భారీ సంఖ్యలో భక్తులు ప్రజలు అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త రాజా పంపను తెలిపారు .రథోత్సవం సందర్భంగా దేవాలయం కళ్యాణమండ పాలకు కొత్త రంగు వేయడం జరిగిందని ఆలయ ప్రాంగణం లో పెరిగిన చెత్తాచెదారాన్ని తొలగివేశారు. శుక్రవారం తేరు వీధిలో రథం వెళ్లడానికి జెసిపి యంత్రం ద్వారా మట్టిని తోడారు. తేరు వీధిలో చెత్త చదరాన్ని కంపచెట్లను తొలగించి చదును చేశారు. రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ ధర్మకర్త రాజా పంపను గౌడ్ తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామ రిజర్వు ఫారెస్ట్ నందు వెలసిన కౌలుట్ల చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆహ్వాన గోడపత్రికలను మంత్రి సోదరులు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైయస్సార్ పార్టీ ఆలూరు ఇన్చార్జి నారాయణస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన గోడ పత్రికలను మంత్రి సోదరులు చేతుల మీదుగా గోడపత్రికలను విడుదల చేశారు. అదేవిధంగా ఆలయ కమిటీ ఆర్ హనుమంత రెడ్డి, దేవాలయ అధికారి ఈవో చంద్రశేఖర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌలుట్ల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి అన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 3 వతేదీ కళ్యాణోత్సవం, ఐదవ తేదీన స్వామివారి రథోత్సవం జరుగుతుందని భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో దేవనకొండ జడ్పిటిసి రామకృష్ణ(కిట్టు), ఆస్పరి జడ్పిటిసి దొరబాబు లుముంబా అలారుదిన్నె ప్రభాకర్ రెడ్డి, తువ్వ దొడ్డి మోహన్ రెడ్డి, నిజాలరెడ్డి, కప్పట్రాల దివాకర్ నాయుడు, నారాయణరెడ్డి, కోటకొండ లక్ష్మ నా స్వామి, రంగడు మినుగా కృష్ణ, మణి రెడ్డి, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.